## తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహమా?


బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి,సెప్టెంబర్16 : తెలంగాణ రాష్ట్రానికి ఏ సంబంధం లేని వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాల్సి అవసరం ఏమొచ్చిందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా యసింహ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహ ఏర్పాటు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. సోనియా గాంధీ మన్ననలు పొందడానికే రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేశారని ఆయన మండి పడ్డారు.


దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులతో పాటు పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్. – అబిడ్స్, సెప్టెంబర్ 16

## ఆర్టీవో కార్యాలయం వద్ద నిమజ్జనానికి వాహనాల కేటాయింపు


మెహిదీపట్నంలో ఆర్టీవో కార్యాలయం వద్ద వినాయక మండపాల నిర్వాహకులకు నిమజ్జనం కోసం వాహనాలను కేటాయించి అందచేస్తున్న ఇన్‌చార్జి ఆర్టీవో అధికారి రవికుమార్, గణేశ్ ఉత్సవ సమితి నాయకులు తూంకుంట అరుణ్‌కుమార్ తదితరులు.
– మెహిదీపట్నం, సెప్టెంబర్ 16

## సన్మానం


పాతబస్తీ ఛత్రినాక ప్రాంతానికి చెందిన జేఎన్‌టీయూ హెచ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ నాగరత్న, కమలానెహ్రూ పాలిటెక్నిక్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ దంపతులకు జాతీయ ఇంజినీర్ దినోత్సవం సందర్భంగా సన్మానం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఆకుల రవీందర్ రావు వారిని ఘనంగా సన్మానించారు.
– అబిడ్స్, సెప్టెంబర్ 16

## వినాయక మండపంలో పూజలు


మహాత్మా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన వినాయ నిమజ్జన ఉత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నగర నాయకుడు ఎం.ఎన్. శ్రీనివాస్ రావు. – చిక్కడపల్లి


బాపూజీనగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం. సుప్రియాగౌడ్

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

అంబర్‌పేట, సెప్టెంబర్ 16 : సీపీఎం అంబర్‌పేట కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ వార్షికోత్సవ సభ అంబర్‌పేట పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. దీనికి సీపీఎం పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 17 తారీకు అంటే రాజకీయ వాతావరణం తీసుకొచ్చే విధంగా పాలకులు, ప్రతిపక్షాలు చేస్తున్నాయని, సెప్టెంబర్ 17కు తెలంగాణ పోరాటానికి వారసులు ఎవరైనా చర్చ జరుగుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మేమంటే మేము అని ప్రచారం చేసుకుంటూ తెలంగాణ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని తెలిపారు. నిజాం సర్కారు మెడలు వంచి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన రోజుగా దీన్ని చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం అంబర్‌పేట జోన్ సభ్యులు సుబ్బారావు, షబానా, సోమయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుచేయాలి

కాచిగూడ,సెప్టెంబర్ 16: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని ఓబీసీ ఉద్యోగుల సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దానకర్ణాచారి ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని సీఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, శ్రీనివాస్ గౌడ్, రామరాజుయాదవ్, రవికుమార్ ముదిరాజ్, యాదయ్య, శ్రీకాంత్, శ్రీశైలం, సురేందర్, రమేశ్, రవి కుమార్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకులకు విశేష పూజలు



ముషీరాబాద్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


నల్లకుంట టీఆర్టీలో వినాయకుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ముషీరాబాద్, ఆబిడ్స్, నాంపల్లి, కార్వాన్, చార్మినార్ జోన్ బృందాలు, సెప్టెంబర్ 16: అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల్లో నెలకొల్పిన గణేశులకు విశేష పూజలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు దర్శించుకొని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు, వినాయక నిమజ్జనాలు, మండపాల వద్ద లడ్డూల వేలం పాట సాగింది.


గోల్నాక : పటేల్‌నగర్ చౌరస్తా హనుమాన్ ఆలయంలో నెలకొల్పిన వినాయక మండపంలో సోమవారం కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పూజలు చేశారు.

బాపునగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వేలం పాటలో లడ్డూను రూ.18వేల 500 లకు బస్తీవాసి సురేందర్ దక్కించు కున్నారు.

కాచిగూడ : బబ్లూసింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోల్నాకలోని రెసిడెన్సీలో నిర్వహించిన వేలంలో రాంబాబు రూ.32 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.

చిక్కడపల్లి : వివేక్‌నగర్‌లో రోహిత్ రెడ్డి, రవీంద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు.

నైబర్‌వుడ్ కాలనీలో వేలంలో లడ్డూను రూ. 57 వేలకు లింగారెడ్డి దక్కించుకున్నారు.


బాగ్‌అంబర్‌పేట శ్రీసాయికృష్ణానగర్ గణేశుడి లడ్డూను వేలంపాటలో రూ.22,100కు దక్కించుకున్న సందీప్‌గౌడ్


వినాయకుడి పూజలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


వినాయకుని పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి


వడ్డెరబస్తీ పురన్‌శాంతి లా హోమ్స్‌లో శివకుమారి ఆధ్వర్యంలో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న మహిళలు


బాగ్‌అంబర్‌పేటలో కె.పద్మావతిరెడ్డి


లడ్డూతో రాంబాబు దంపతులు


కాచిగూడలో హిందూ వారియర్స్ అసోసియేషన్


లంగర్‌హౌస్‌లో సిరుగుమల్లె రాజువస్తాద్


హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.


రూ.18వేల 500 లడ్డూ దక్కించు కున్న సురేందర్


బర్కత్‌పురలో వినాయకుడి పూజల్లో శరత్‌శ్యామ్,కాలనీ వాసులు


వీడ్కోలు పలుకుతున్న శ్రీ సాయి రెసిడెన్సీ మహిళలు


రోహిత్ కుమార్,రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్


బాగ్‌లింగంపల్లి ఎల్ఐజీ క్వార్టర్స్ ఏర్పాటు చేసిన మండపంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ


బాగ్‌లింగంపల్లి కమ్యూనిటీ హాల్లో వేలంలో లడ్డూను రూ.57వేలకు దక్కించుకున్న లింగారెడ్డి



మట్టి వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారి


లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలోపూజలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్


ఇమాంపురాలో వాటర్ వర్క్స్ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ,మదిర సత్యనారాయణ


కోఠిలో మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు


ఆసిఫ్‌నగర్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ


గుడిమల్కాపూర్ బాలాజీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు


గోషామహల్ నియోజకవర్గంలో నెలకొల్పిన వినాయకుడకి పూజలు నిర్వహించిన మార్కెటింగ్ శాఖ మాజీ డైరెక్టర్ టి. సతీశ్ – అబిడ్స్


కోఠిలో వి. హనుమంతరావు, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సుమిత్‌రాఠి


కోఠి హష్మత్‌గంజ్‌లో.. కోలేటి దామోదర్ గుప్తా


కార్వాన్ మార్కండేయనగర్‌లో.. డోర్నాల ప్రసాద్ కుటుంబ సభ్యులు

## నిమజ్జనాలకు సీసీ కెమెరాలతో నిఘా..

**• 1800 మందితో బందోబస్తు • ఈస్ట్‌జోన్ డీసీపీ డి.బాలస్వామి**



అంబర్‌పేట, సెప్టెంబర్ 16 : వినాయక నిమజ్జనానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల ముందస్తు కసరత్తు జరిగిందని తూర్పు మండలం డీసీపీ డి.బాలస్వామి తెలిపారు. ఈ నెల 17వ తేదీ మంగళవారం సామూహిక వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని తీసుకుంటున్న బందోబస్తు చర్యలను సోమవారం డీసీపీ వివరించారు. తూర్పు మండలం పరిధిలోని అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, ఉస్మానియా యూనివర్సిటీ, నారాయణగూడ, చిలుకలగూడ, లాలాపేట, వారాసిగూడ తదితర తొమ్మిది పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 900 వినాయకులు మంగళవారం నిమజ్జనానికి తరలివెళ్తున్నాయని చెప్పారు. నిమజ్జనం సాఫీగా జరిగేందుకు 1800 మందితో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మహిళా ఎస్సైలు, ఏఎస్సైలు/హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులతో బందోబస్తు చేపట్టామన్నారు. వీరే కాకుండా ఎస్పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, హోంగార్డు ప్లాటూన్లు, టీఎస్ఎస్పీ, రిక్రూట్‌మెంట్ కానిస్టేబుళ్లు అదనంగా బందోబస్తుకు వచ్చారని పేర్కొన్నారు. ఒక్కో ప్లాటూన్‌కు 20 నుంచి 22 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. అత్యంత సమస్యాత్మక రూట్లలో పికెటింగ్‌లు పెట్టడం జరిగిందన్నారు. నిమజ్జనం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో సాగనుందని తెలియజేశారు. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం జరిగిందని చెప్పారు. అలాగే డీసీపీ కార్యాలయం నుంచి కూడా సీసీటీవీ కెమెరాలతో నిమజ్జనం ఊరేగింపును మానిటరింగ్ చేస్తామని, ఆయా పోలీస్‌స్టేషన్లలో కూడా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలుగా పాత నేరస్తులు, రౌడీషీటర్లు, కమ్యూనల్స్ షీట్స్‌ను బైండోవర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో అదనపు బందోబస్తు ఏర్పాటు అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ఎక్కడికక్కడ గట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండపాల నుంచి గణేశులను ఎత్తి వాహనాల్లో ఉంచేందుకు 32 క్రేన్లను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదని, ఎలాంటి వదంతులు వచ్చినా వాటిని ప్రజలు నమ్మొద్దని అన్నారు.

## వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు



వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేశ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి వీఎస్‌టీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకులు వినాయక శోభాయాత్రలో తప్పకుండా నింబధనలు పాటించాలన్నారు. ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. – చిక్కడపల్లి,సెప్టెంబర్ 17

## భక్తి,శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ



మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం టోలిచౌకిలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి మిలాద్ ఉన్ నబీ గురించి స్థానిక నాయకులతో ఎమ్మెల్యే చర్చించారు. – మెహిదీపట్నం, సెప్టెంబర్ 16

## వ్యక్తి అదృశ్యం


సురేశ్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 16 : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన ఘటన కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ కె.సునీల్ తెలిపిన వివరాల ప్రకారం.. జియాగూడలో నివసించే శివల్కర్ సురేశ్(40) ఈనెల 14 తేదీ రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. అతడు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 16: ఎంఎంటీఎస్ రైలు వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(50)కాచిగూడ–మలక్‌పేట రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిని ఒంటిపై లైట్ పింక్ రంగు చొక్క, గ్రే రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నటు తెలిపారు. వివరాలకు 8143807592లో సంప్రదించాలి.

**దవాఖానలో చికిత్స పొందుతూ..**

కాచిగూడ, సెప్టెంబర్ 16 : దవాఖానలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (55)ఈ నెల 10వ తేదీన ఉప్పుగూడ–ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాడుతుండగా రైలు ఢీకొనడంతో తీవ్ర గాయలతో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, YADADRI BHUVANAGIRI DISTRICT AT : BHONGIR**
**O.S.NO: 193 OF 2024**

**Between:**
Smt. Thota Meenakshi ...Plaintiff
AND
Gorla Murali Krishna & another ...Defendants
To
All Concerned (Defendant No.2)

Whereas the above named Plaintiff filed above suit seeking relief of Declaration, Declaring the Plaintiff as absolute owner and possessor by virtue of will dated 15-12-2022 executed by Late Smt. Sunitha Yadav in favour of Plaintiff, in respect of Suit Schedule Property i.e., open Plot bearing No. 740 in Survey Nos. 103, 125 & 126/A admeasuring 133.00 Square Yards or Equivalent to 111.18 Square Meters Situated at "VANAMALI TOWNSHIP" Kunoor Village, Bhongir Mandal, Yadadri Bhongir District and bounded by: North: Plot No. 741, South: Plot No. 730, East: 30' Wide Road & West: Plot No. 749.

Hence if any person/s or institution/s have any kind of objection, right title or interest whatsoever, may hereby summoned to appear in above Court in person or by a Pleader duly Instructed and able to answer all material questions relating to the suit or who shall, be accompanied by some person able to answer all such questions on the **1st Day of October, 2024 at 10-30 A.M.** in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of notice of this Summon a written statement of your Defence and to produce on the said day all documents in your possession or power upon which you base your Defence. Take Notice that in default of appearance and to file written statement of any interested parties within thirty days the suit will be heard and determined in absence.

By the order of the Court
**B.SHESHU KUMAR,** Advocate
O/o. 3-3-991/1, Kutbiguda, Hyderabad, **Ph.No. 9000011282.**
Counsel For the Plaintiff